# వానకురిసిన పగలు

పోగొట్టుకున్న
పరిమళ స్పర్శను
తిరిగి పొందుతున్నా నన్న
ఆనందం రోజంతా
చిరుజల్లులా
కురుస్తూనే ఉంది.

తెలిపోయే
లేత దిగులు మేఘమాలికలు
ఆశలాంటి నిరాశను
ఆకాశం వీధుల్లో
అస్పష్టంగా
పంచిపెడుతున్నాయి

చేతులు కట్టుకున్న విషాదం ఏ
చెట్టు కొమ్మ మీదనో నిలచి
వాసన పసికట్టేందుకు
నాసిక సవరించుకుంటోంది
తటాలున మాయమయే
మెరుపుతీగలు కళ్ళల్లో
ఆరిపోతున్న
మంచుదీపాలను వెలి
గించ చూస్తున్నాయి

వాన వెలిసిపోయాకే
గాలి తగ్గిపోయాకే
దూరదేశపు కొంగలు
రంగు రంగుల పిట్టలు
ప్రశాంతంగా
ఎగిరి పోతాయి

- తమ్మినేని యదుకుల భూషణ్